


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 148 శనివారం 31-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## సంపన్నుల చేతుల్లో అసైన్డ్ భూములుంటే స్వాధీనమే

**హైదరాబాద్, మే 30:** పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు బడాబాబుల చేతుల్లో ఉంటే, వాటిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసైన్డ్ భూముల హక్కులను తండ్రి నుంచి వారసులకు బదిలీ చేసే అవకాశం గతంలో లేదని.. భూభారతి చట్టం కింద ఆ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇవే భూములను పేదలు కొనుగోలు చేసి ఉంటే వారికీ హక్కులు కల్పిస్తామన్నారు. ధనవంతుల చేతుల్లో ఉంటే మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. తొలి విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిననాలుగు మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయనిచెప్పారు. చట్టబద్ధంగా పరిష్కరించగల అంశాలను పరిష్కరించామని, తిరస్కరించిన దరఖాస్తులకు ఎందుకు తిరస్కరించామనే వివరణ కూడా ఇచ్చామని తెలిపారు. సాదాబైనామా కింద ఆన్‌లైన్‌లో 9.26లక్షల దరఖాస్తులు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టులో స్టే ఉందని, దాన్ని ఎత్తివేయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లోనూ అత్యధికంగా సాదాబైనామా దరఖాస్తులే వస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలనీ దరఖాస్తులొచ్చాయని, అలాంటి వాటిని ఆమోదించబోమని స్పష్టంచేశారు. రెండో విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 28 మండలాల్లో 46వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వాటిలో 21 శాతం దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. సర్వే నంబరు ఒకచోట, భూమి మరోచోట ఉన్న రైతులకు వారి సర్వే నంబర్లలో ఉన్న భూ మార్పిడికి అవకాశం కల్పించామని చెప్పారు. ధరణిలో సక్రమంగా చేసి ఉంటే ఇవాళ ఇన్ని దరఖాస్తులు వచ్చేవి కావన్నారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన 2.10లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇప్పటిదాకా రూ.135కోట్ల బిల్లులు చెల్లించామని చెప్పారు.

# ‘బ్రహ్మోస్’తో పాక్‌కు నిద్ర లేని రాత్రులు

**- ఉగ్ర, వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేసిన క్షిపణులు - ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు**

**- ఉగ్రవాద పాము మళ్లీ పడగ విప్పితే తొక్కేస్తాం - బిహార్, యూపీ పర్యటనలో ప్రధాని మోదీ**

**కాన్పూర్, మే 30:** బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనిక శక్తిని యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని చెప్పారు. జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి మన బలగాలు దీటుగా బదులిచ్చాయని, పాక్‌లోని ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పాయని తెలిపారు. శుక్రవారం మోదీ బిహార్, యూపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడంతో పాటు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన 15 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రక్షణ రంగంలో పెద్దపెద్ద కంపెనీలు ఉత్తరప్రదేశ్‌కు వస్తున్నాయన్నారు. అమేఠీలో ఏకే203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని చెప్పారు. ఈ సందర్భంగా మోదీ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. మన అక్కచెల్లెళ్ల సిందూరాన్ని తుడిచివేసిన ఉగ్రమూకల పీచమణిచామని, పాక్‌లోని వాళ్ల స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత స్వదేశీ ఆయుధ శక్తి ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని మోదీ చెప్పారు. “ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో



వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను కూడా నాశనం చేశాం. మన ఆయుధాలు, క్షిపణులు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను వణికించాయి” అని ప్రధాని పేర్కొన్నారు. బ్రహ్మోస్ క్షిపణులతో తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించిన నేపథ్యంలో ప్రధాని మోదీ మన క్షిపణుల గొప్పతనం గురించి ప్రస్తావించడం గమనార్హం. అంతకుముందు ఆయన బిహార్‌లోని కారకత్‌లో రూ.48,520 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఉగ్రవాదం పాములాంటిదని.. మళ్లీ పడగ విప్పితే ఏ కలుగులో దాక్కున్నా బయటికి లాక్కొచ్చి దాన్ని తొక్కి చంపేస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత అమ్ములపొదిలోని ఓ బాణం మాత్రమేనని చెప్పారు. భారత సైన్యం దాడులతో దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని చెప్పారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ భయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు.

**శుభం ద్వివేది కుటుంబ సభ్యులకు ప్రధాని పరామర్శ**

పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కాన్పూర్ వాసి శుభం ద్వివేది(31) కుటుంబాన్ని ప్రధాని మోదీ శుక్రవారం పరామర్శించారు. మోదీని చూడగానే కుటుంబ సభ్యులు బోరున ఏడ్చారని, వారికి ప్రధాని ధైర్యం చెప్పారని మృతుడి బంధువు సౌరభ్ తెలిపారు. ప్రధాని కూడా భావోద్వేగానికి గురయ్యారన్నారు. ఏడో తరగతి చదువుతున్న శివన్య తివారీ అనే బాలిక గీసిన ‘ఆపరేషన్ సిందూర్’ చిత్రపటాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వీకరించారు. సభా వేదికపై నుంచి ఆ బాలిక గీసిన చిత్రపటాన్ని చూసిన మోదీ, దానిని తీసుకురావాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. అలాగే ఆ చిత్రపటంపై బాలిక పేరు, చిరునామా రాయమని అడిగారు. ఆమెకు తానే స్వయంగా ఒక లేఖ పంపుతానని హామీ ఇచ్చారు.

# అటవీ చట్టాలు సంస్కరించండి

**కేంద్రానికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి**



**హైదరాబాద్, మే 30:** అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ‘ఇందిరా సౌరగిరి జల వికాసం’ పథకం పేరిట పోడు భూములను రైతుల్కుసద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు - పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్ధవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫెడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్‌పై ముఖ్యమంత్రి సమీక్ష



**హైదరాబాద్, మే 30:** రీజీనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానం (హ్యామ్)లో అభివృద్ధి చేయబోయే రోడ్లు, హైదరాబాద్-మంచిర్యాల గ్రీన్‌ఫీల్డ్ రహదారులపైనా చర్చించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రోడ్డు మొదలయ్యే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న అలైన్‌మెంట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. మార్గమధ్యంలో ఉన్న భూములు, నీటి వనరుల వివరాలు తెలుసుకు న్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు పరిధిలో రాబోయే మార్గంపై పలు కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అదే విధంగా హ్యామ్ విధానంలో అభివృద్ధి చేయతలపెట్టిన పలు రోడ్ల గురించి కూడా ఆరా తీశారు. ఆర్అండ్‌బీ పరిధిలో హ్యామ్ కింద మొదటి దశలో 5,190 కి.మీ. మేర రోడ్లను నిర్మించాలని గుర్తించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మొదటి దశలో గ్రామ, మండల, జిల్లా అనుసంధాన రోడ్లు ఎన్ని ఉన్నాయనే వివరాలను కూడా తెలిపారు. హ్యామ్ రోడ్లపై జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం రేవంత్ సూచించినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో అధికారులు రూపొందించిన మూడు ప్రతిపాదనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్కడి నుంచి రహదారిని నిర్మించేందుకు అవకాశం ఉందనేదానిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ మార్గంపైనా పలు సూచనలు చేశారు. కాగా, ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన అగసర నందినికి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

**- రేవంత్ పాలనలో సమస్యలు పరిష్కారం: తుమ్మల**

**- అధికారులు అవినీతికి దూరంగా ఉండాలి: ఉత్తమ్**

**- సన్నబియ్యంతో సర్కారుకు మంచిపేరు: కోమటిరెడ్డి**

**సూర్యాపేట,మే 30:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ మందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ




విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

# పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు..

**రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు : కేటీఆర్**



**లండన్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ ఐపాస్‌తో పెట్టుబడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.

# కేసీఆర్, ఈటల పాత బంధం చిగురించింది

**- శామీర్‌పేట ఫాంహౌస్‌లో ఈటలతో హరీశ్ భేటీ - బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యం: మహేశ్ గౌడ్**

**హైదరాబాద్, మే 30:** కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్ మధ్య పాత బంధం మళ్లీ చిగురించిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. శామీర్‌పేటలోని ఓ ఫాంహౌసలో ఈటలతో హరీశ్‌రావు భేటీ అయ్యారని, అక్కడి నుంచి కేసీఆర్‌తో వారు ఫోన్‌లో సంభాషించారన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఒక మునిగిపోయిన నావ అని, ఆ నావలో ఉన్న వస్తువుల్లో వాటాల కోసమే కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని చెప్పారు. అసెంబ్లీలో 8 సీట్లున్న బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే.. ఆ పార్టీ 8 సీట్లకే పరిమితమవుతుందన్నారు. కేసీఆర్ కూతురు కవిత, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యల్ని పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమన్న సంగతి స్పష్టమవుతోందని వెల్లడించారు. రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం గుట్టు వీడిందన్నారు.

రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా.. రాహుల్‌పై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమేనని మహేశ్ మండిపడ్డారు. ‘పాక్‌పై యుద్ధంతో సాధించిందేంటి.. కోల్పోయింది ఏంటని ప్రజలు అడుగుతున్నారు.

# మద్యం సిండికేట్ పై ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

**అధికారులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలి**

**సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్‌లి**



**తొలిసమయం, ఇల్లందు.మే, 30.**
ఈరోజు ఇల్లందు మండలం పోలారం గ్రామములో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు మండలంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు మండలం లో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇలా మండలంలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు1/70 యాక్టు, పీసా చట్టాలు ఆములలో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో కుటుంబాలలో ఘర్షణలకు పాల్పడుతున్నారు. సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరఫున ఇల్లందు ఎక్సైజ్ శాఖ సిఐ గారికి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది మరియు ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇది దేనికి నిదర్శనం అనేది ఎక్సైజ్ శాఖ తెలపాలని అన్నారు బాధ్యత గల అధికారి పదవిలో ఉన్నవారు ప్రజల కోసం పనిచేయకుండా మామూళ్లకు జోకుతున్న వారికి వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మద్యం సిండికేట్ దందాపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని తిరిగి సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సురేష్ భూఖ్య భాస్కర్ వాంకుడోత్ నాన్నక వాంకుడోత్ లాలు భూక్య సాయి లకావత్ బోడ కృష్ణ బానోత్ మోహన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ హక్కుల కోసం ఉద్భవించిన టిపిటి ఎఫ్ 12 వ వార్షికోత్సవం

**భూక్య వెంకట్ రామ్ అధ్యక్షతన**

**తొలిసమయం, ఇల్లందు.మే, 30.**
టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ జోనల్ కార్యాలయంలో 12 వ వార్షికోత్సవంకు ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి, మండలాల నుంచి హాజరైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు భూక్య వెంకట్ రామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి పి టి ఎఫ్ జెండాను ఆవిష్కరించి అనంతరంవిద్యా వ్యవస్థను ప్రజాపక్షంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలిలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జి హరిలాల్ గారు మాట్లాడుతూ జెండా ఎగిరేయడానికి ఉద్దేశం, లక్ష్యాల గురించి, పోరాటపటి మను కలిగి ఉండాలి.ఎందరో ఉపాధ్యాయులు ఉద్యమానికి అంకితమయ్యారు వారి కృషి ఫలితంగా మన హక్కులను కాపాడుకొనుటకు ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని విద్య హక్కును రక్షించేందుకు అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. రాబోయే తరంలో టి పి టి ఎఫ్ కార్యకర్తలు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి ఉపాధ్యాయులు ఐక్యత లోపించకుండ సీనియర్ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి వారి సహాయ సహకారాలు ఎంతో అవసరం టిపిటిఎఫ్ కార్యకర్తలకు ఉద్యమం వైపు సాగాలని కోరారు మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ పూర్ణచంద్రరావు గారు మాట్లాడుతూ ఉద్యమ చరిత్ర ,లక్ష్యాల సాధన, పోరాటాలు చేయడంను అలవర్చుకోవాలని కోరారు. ఉపాధ్యాయ హక్కుల కోసంఉద్భవించిన'టిపిటిఎఫ్జెండా"ఉపాధ్యాయుల ఐక్యతను కలిగి ఉంటుంది అని తెలియజేశారు. టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు కౌన్సిలర్ సిహెచ్ రమేష్ గారు ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేసి ప్రజల్లో మమేకమై పనిచేయాలన్నారు, ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఉపాధ్యాయుడు క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. గుమ్మడి సమ్మయ్య గారు జెండా ఎగురువేటకు హాజరైన ఉపాధ్యాయులు




ఉద్యమకార్యకర్తలు ఉద్యమాభివ ందనాలు తెలియజేశార ు.జెండా ఆవిష్కరణకు సీనియర్ నాయకులు ఏం మాంతోని గారుమాజీ, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈ సర్వీస్ రావు గారు, మాజీ అధ్యక్షులు గొగ్గల సమ్మయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి టి ఇమ్మానియేల్ గారు, ఆళ్లపల్లి మాజీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గారు, టీపిటిఎఫ్ ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ గారు, డి బి కేపూర్ణిమ గారు, కవిత గారు, ఎల్ కిషన్ గారు, వి సమ్మయ్య గారు, మోహన్ బాబు గారు, మొదలైన వారు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ గా లక్ష్మణ్

**- జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కో-కన్వీనర్ గా కొట్టి నవీన్ నియామకం**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం, మే 30:**
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజెఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ గా ఏ.లక్ష్మణ్ ను యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వరరావు (ఎన్ఎస్.రావు) శుక్రవారం నియమించారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువలతో కూడిన పాత్రికేయులకు పెద్దపీట వేస్తూ వారి సంక్షేమానికి కృషి చేసేందుకు ఈ సంఘం ఉద్భవించిందని వివరించారు. సంఖ్యాబలం పెంచుకోవడం కోస జర్నలిస్ట్ వ్యవస్థ లోకి స్క్రాబ్ నింపుతున్నారని, వృత్తేత రులతో వ్యవస్థను కంపు కొట్టిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనం కోసం పనిచేస్తున్న స్వార్థపూరిత యూనియన్లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. డబ్ల్యుజెఐ యూనియన్ జాతీయ స్థాయిలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పాత్రికేయుల ఆదరణ పొందిందని, యూనియన్ లో చేరేందుకు పెద్ద సంఖ్యలో జర్నలిస్ట్ మిత్రులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వివరించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్క జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు ఇప్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి హక్కుగా రావాల్సిన అన్ని పథకాలు అందేలా పోరాటాలు చేస్తున్నామన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అడహక్ కో- కన్వీనర్ గా రాజ్ న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొట్టి నవీన్ ను కూడా ప్రకటించారు అన్నారు సమావేశం అనంతరం విలేకరులందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు..నూతనగా ఎన్నికైన కమిటీ ని రాష్ట్ర ఉపాధ్యకుడు అనిల్ దేశాయ్, తాడూరి కరుణాకర్ లు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయోధ్య రామయ్య తో పాటు పెద్దసంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు..

# షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

**లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర ఆపాలి**

**సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 30**
తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకై యువతి యువకులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ అన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని .ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని బి అర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ లేనియెడల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించినారు



# వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి రెడ్యా నాయక్

**తొలి సమయం దంతాలపల్లి మే 30**






మండలంలోని వివిధ వివాహ వేడుకలకు మాజీ మంత్రి డిఎస్ రెడ్డి నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. దంతాలపల్లి గ్రామానికి చెందిన దర్శనాల వెంకటయ్య కుమారుడు శ్రావణ్, మరియు కుడుముల శంబారెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో వీరబోయిన కిషోర్ ధర్మారపు వేణు, అంకం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకోం

**పామర్తి అంకినీడు ప్రసాద్**

**విద్యార్థుల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త**

**శ్రీ రాగా స్కూల్ కి సిట్టింగ్ అనుమతులు లేవు...?**

**తొలిసమయం, కొత్తగూడెం, మే 30 :**



భద్రాద్రి జిల్లా కేంద్రంలోని మేదర బస్తీలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు విద్యాశాఖ తరఫున ఎలాంటి అనుమతులు లేవని అందులో చదివే విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ అన్నారు. గతంలో మేదర బస్తీ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాల కొన్ని కారణాల వల్ల అకస్మాత్తుగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని అందులో చదువుతున్న విద్యార్థుల దుస్థితిని గమనించి మానవ దృక్పథంతో తాను నిర్మించుకున్న భవనాన్ని శ్రీ రాగా పాఠశాల యాజమాన్యానికి అద్దెగా ఇచ్చానన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీ రాగ స్కూల్ యాజమాన్యానికి తాను నిర్మించుకున్న భవనాన్ని అద్దెగా ఇచ్చినప్పటికీ అద్దె చెల్లింపులో కాలయాపన చేయటమే కాక నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. బకాయిలు ఉన్న తన భవనానికి సంబంధించిన అద్దెను అడిగే క్రమంలో తనపై ఎలా కేసులు పెడతారని ఆరోపించారు. పాఠశాల నిర్వహణ తీరుపై అనుమానాలు కలిగిన తాను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత విద్యాశాఖ అధికారిని అడిగితే ఆ భవనంలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు ఎలాంటి అనుమతి లేవని అధికారులే స్వయంగా చెప్పడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నట్టు తెలిపారు. ఇంతకాలం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఒక బీసీ సంఘం నేతగా శ్రీ రాగా పాఠశాల నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అద్దె చెల్లింపు విషయంలో దౌర్జన్యాలకు దిగారని తెలిపారు. ఇప్పటికైనా మేదర బస్తిలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలను రద్దు చేయాలని అనుమతి లేని పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆరోపించారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రులు తక్షణమే మేల్కొని అనుమతి లేని పాఠశాలలో చేర్చవద్దని ప్రాధేయపడ్డారు. జిల్లాలో అనేక పాఠశాలలు విద్యాశాఖ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని ఈ విషయంపై బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాన్ని లేవదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బీసీ బీసీ సంఘం జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సోమేశ్వర గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, నాయకులు శంకర్, ప్రభాస్ గూడా విజయ్ పొదిల సర్వే తోటమంగా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



తొలి సమయం దంతాలపల్లి మే 30
**దంతాలపల్లి** మండలం దాట్ల గ్రామానికి చెందిన నరుకుటి మహేశ్వరి%ఔ/ా% లోకేష్=17500 నరుకుటి పెద్ద వెంకటమ్మ %ఔ/ా% వెంకన్న =30000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోరూర్%ఐ% దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్. జిల్లా నాయకులు సాదులింగారెడ్డి.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.దుండీ వెంకటేశ్వర్లు. గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాల అయిలయ్య. మరియు తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పంపిణీ

## ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి మే 30**
దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఈరోజు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రామచంద్రు నాయక్ హాజరై, పలు పథకాలు లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన సామాన్య ప్రజలకు గణనీయమైన మేలు జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణం మెరుగుపడేందుకు ఈ కార్యక్రమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి అని అన్నారు.

**కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ**

**సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం**

**ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద స్థలపట్టాల పంపిణీ**

రాజీవ్ యువ వికాస్ ద్వారా యువతకు లబ్ధి చేకూరుస్తుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు,గ్రామస్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల తమ జీవనోపాధికి సహకారం లభించిందని తెలిపారు.

# పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల పకడ్బందీ ఏర్పాట్లు

**తొలి సమయం మహబూబాబాద్ మే 30 :**
పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు లో పరీక్షా కేంద్రం కలదని, జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను అనుమతించబడవని తెలిపారు, పరీక్ష జరుగు సమయంలో ఆ ప్రాంతంలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు, పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు,
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్



రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏసిజి శ్రీరాములు,రూరల్ సీఐ, స్థానిక తాహసిల్దార్ ఆర్టీసీ డిఎం శివప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ వినియోగంపై వేసవి కార్యాచరణ సిద్ధం

## జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్, సర్కిల్ నరేష్



**తొలి సమయం మహబూబాబాద్ మే 30 :**
వేసవి కార్యాచరణ ప్రణాళికా విజయవంతంగా అమలు చేశామని మహబూబాబాద్ సర్కిల్ , జె. నరేష్ ,సూపెరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు. గత సంవత్సరం నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని , అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం వలన విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు . ఇందులో భాగంగా లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్ల మన్నెగూడెం సబ్స్టేషన్ , గంగారాం , బొమ్మకల్ ,ఉప్పరిగూడెం ప్రాంతాలలో కొత్తవి 5 ఏం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, ఎల్లంపేట్ , డోర్నకల్ ప్రాంతాలలో 5 ఎంవీ నుండి 8ఏం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచడం జరిగిందని వివరించారు . ఈ ప్రాంతాలలోమన్నెగూడెం సబ్స్టేషన్ , గంగారాం, ఎల్లంపేట్ , డోర్నకల్ పవర్ ట్రాన్స్ఫార్మర్లను కొత్తవి , సామర్థ్యం పెంచడం వలన విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివారించగలిగాం అని తెలిపారు . ఆలాగే ఇప్పటివరకు 244 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 119 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని చెప్పారు . ఇలా కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం వలన ఓవర్ లోడ్ ఇబ్బంది లేకుండా చేయగలిగామని అన్నారు . ఈ ప్రాంతాలలో మహబూబాబాద్ టౌన్, మరియు రురల్ , డోర్నకల్ కొత్తపేట మండల్ , కేసముద్రం మండల్ కురవి మండల్ , మరిపెడ, తొఱ్ఱూర్ టౌన్స్ ఓవర్ లోడ్ తగ్గించగలిగామని, గత నవంబర్ నెల నుండి నిరంతరంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటూ వేసవి కాల ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని వెళ్లడం వలనే వియవంతం అయ్యిందని చెప్పారు .ఏ ఇదివరకు 33/11కేవీ సబ్ స్టేషన్లలలో ఒకే వీసీబీ పై 2 లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కేవీ ఫీడర్లు ఉండేవి . ఇలా కలిసి ఉన్న ఫీడర్ల లో అంతరాయాలు ఏర్పడినప్పుడు ఒక ఫీడర్లో అంతరాయం ఏర్పడితే , అంతరాయం ఉన్న ఫీడరుతో పాటు మిగతావాటికీ కూడా అంతరాయం ఏర్పడేది , దీనిని నివారించడానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా బే ఎక్సటెన్షన్/ ప్రత్యేకమైన వీసీబీ ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా అన్ని ఫీడర్ లు వేరుగా చేయడం వలన విద్యుత్ అంతరాయాలు తగ్గాయని వివరించారు . ఇలా ఇప్పటివరకు 9 వీసీబీ లు ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా తొఱ్ఱూర్ డివిజన్ లో పోచంపల్లి సబ్స్టేషన్ , రేగుల ఫీడేర్, , వడేకొత్తపల్లి , కొత్తపల్లి ఫీడేర్, , బొమ్మకల్ సబ్స్టేషన్, టౌన్ ఫీడేర్ , ఎల్లంపేట్ సబ్స్టేషన్ , వీసంపల్లి ఫీడేర్, డోర్నకల్ సబ్స్టేషన్ , ప్రాంతాలకు అంతరాయాలు తగ్గించగలిగామన్నారు ఏ 33కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్ కు, అలాగే ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33కేవీ సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుండి మరొక 33%ఖ౦% లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం సులువుగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాల వలన లేదా సాంకేతికంగా సమస్యలు ఏర్పడినప్పుడు లేదా సబ్ స్టేషనల నిర్వహణ చేపడుతున్నప్పుడు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడానికి ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందని వివరించారు . ఇప్పటివరకు 14.2 కిలోమీటర్ల మేర వేములపల్లి నుండి పెద్దముప్పారం ఇంటెర్లింకిగ్ లైన్ సబ్ స్టేషన్ల కు, 132%ఎజ% నెల్లికుదురు నుండి కచ్చిగాళ్ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు . రామ%శీ%జపురం ఖానాపురం , ఉక్ల్ పురం , .పెద్దముప్పారం , దంతలపల్లి ,ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఉందని అన్నారు . కొని చోట్లా పనులు పురోగతిలో ఉన్నవని వివరించారు . ఎక్కడైతే వోల్టేజ్ కు అనుగుణంగా హెచ్చు తగ్గులు లేకుండా ఉండటానికి లైన్ లలో55, - 600 కేవిఆర్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని , అలాగే 33/11 కేవీ సబ్ స్టేషన్లో12 ,1 ఎంవి ఆర్/2 ఎంవిఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటి వలన విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి దోహదపడుతుందని , వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్లు ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు . ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినం కాబట్టే, ఎటువంటి అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్ విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధత్తో పనిచేయడం వలనే విజయవంతం అయ్యిందని తెలిపారు .

# శుభకార్యాలకు హాజరైన ప్రభుత్వ విప్

## డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్

**తొలి సమయం దంతాలపల్లి మే 30**
దంతాలపల్లి భారతి విద్యా మందిర్ చైర్మన్ కుడుముల శంభా రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి వివాహ వేడుకకు డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచం ద్రనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. అనంతరం దాట్ల గ్రామంలో నరసింహుల పేట పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాముకు మనమరాలు జన్మించినందున తన ఆశీస్సులు అందజేశాడు. అనంతరం రామచంద్రనాయక్ నీ రాము దంపతులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ జిల్లా నాయకులు సాదులింగారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ దుండి వెంకటేశ్వర్లు గుండాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.






# గ్రామ పరిపాలన పోస్టులకు 130 మంది హాజరు, 110మందికి అర్హత సాదించారు



**తొలి సమయం మహబూబాబాద్ మే 30:**
జిల్లాలో గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు (జీపివో) 130 మంది హాజరు కాగా (నూట పదిమంది) అర్హత సాధించారు, జిల్లా వ్యాప్తంగా (103) అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ శుక్రవారం పూర్తి అయ్యింది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత వారికి గ్రామాలకు కేటాయించబడునని,అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. బ్రహ్మాచారి తెలిపారు,ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రురులో ఉచిత వైద్య శిబిరం

# జూన్ 1న వైద్య సేవల మేళా

## HRJR ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి




తొర్రురులో జూన్ 1వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్పర్సన్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి తొర్రురు పార్టీ కార్యాలయంలో వెల్లడించారు.ఈ వైద్య శిబిరం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడనుంది. శిబిరంలో అనేక విభాగాల్లో ప్రముఖ వైద్యులు తమ సేవలు అందించనున్నారు. ముఖ్యంగా జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు, ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ మరియు నరాల సంబంధిత వైద్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉండనున్నాయి. అంతేకాక, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ శిబిరాన్ని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు..

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం

**ప్రజా సేవల్లో మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ లో ప్రజా సమస్యల మీద దృష్టి వేగంగా సమస్యలు పరిష్కారం**



**తొలి సమయం వరంగల్ మే 30**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.శుక్రవారం ఆమె హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హనుమకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధిలకు తెలిపారు. ప్రాధాన్యత ఇస్తూ పాలన పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ మే 30**

హన్మకొండ, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లాల అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ వరంగల్‌లో పలు అభివృద్ధి పనులు



**తొలి సమయం వరంగల్ మే 30**

బల్దియా పరిధి 41 వ డివిజన్ లో ప్రత్యేక అభివృధి నిధులు (ఎస్ డి ఎఫ్)రూ.34 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ 19వ డివిజన్ లో నిర్మించనున్న స్మార్ట్ వాటర్ డ్రైన్

### మంత్రి కొండ సురేఖ వరంగల్ పర్యటన లో భాగంగా



తొలి సమయం వరంగల్ మే 30

బల్దియా పరిధి 19 వ డివిజన్ లోని వివేకానంద కాలనిలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.50 లక్షల వ్యయం తో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ జిల్లా కలెక్టరేట్లో అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష

**జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్స్ మంజూరిపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించడమైనది**

**తొలి సమయం వరంగల్ మే 30**



ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పథకం లో జూన్ 3 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించుటలో నిరంతర కృషి, నిబంధతతో రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించనైనది. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు.గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు.జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక శాసనసభ్యులు ఆమోదంతో తక్షణమే పంపిణీ చేయాలని, ఇంకాను పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జూన్ 6 వరకు అందించుటకు సంబంధిత తాసిల్దారులు,ఎంపీడీవోలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తుంది నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక అయిన వారికి జూన్ 2న రెండు మంజూరు పత్రాలు చేయడం జరుగుతుందని దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ ని ఆదేశించారు.రేషన్ కార్డ్ మంజూరి లో భాగంగా ప్రజా పాలన కౌంటర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల తాసిల్దార్ల ద్వారా ఎంక్వయిరీ చేసి అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి మరియు సంబంధిత శాఖల అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపి వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తాను

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి - విద్య విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు



**తొలి సమయం వరంగల్ మే 30**

జూన్ 31 కల్లా కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యేవచ్చే ఏడాది విద్యార్థులకు శాశ్వత డిగ్రీ కళాశాల భవనం అందుబాటులోకి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తరగతులు ప్రారంభించు కోబోతున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలియజేశారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా కళాశాలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అన్నారు. మార్చి నెలలో 8 కొట్ల 4 లక్షల 59 వేల రూపాయలతో నూతన డిగ్రీ కళాశాల మంజూరు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు అవసరమైన 18 మంది అధ్యాపకులు, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పాటుకు మంజూరు రావడం జరిగిందన్నారు. %దీూ, దీజశీఎ జశీఎజూబ్వతీ, దీూజ Computer, MPC, BZC life sciences, Computer% కోర్సులు అందుబా టులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు.మొత్తం 240 సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకో వాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూతన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ఉపాధ్యా యులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉపాధ్యాయులు అకింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ప్రభుత్వ విద్యాలయాలు దయనీయ స్థితికి చేరకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌకర్యాలతో పాటు పరిసరాలను శు భ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీ కళాశాల భవనం విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించి త్వరలోనే టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. కమిట్మెంట్ తో పని చేసే వారిని ప్రోత్సహించడం జరుగుతు దన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరు శాతం పెరుగుతుందన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులంతా కలిసి డ్రైవ్ చేపట్టి మౌలిక వసతులతో పాటు మంచి ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని విద్యాలయాల్లో మౌలిక వసతుల ఏర్పటు కోసం 10 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, %ణ.జు, =.ణ.ా%, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోకార్మికుల జీవితాలు ఆగమయ్యాయి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**తొలి సమయం వరంగల్ మే 30**

భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్మిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న రుద్రమదేవి ఆటో స్టాండ్‌ను సందర్శించారు.ఆటో స్టాండ్ పరిసర ప్రాంతాలు దుర్గంధం, మురికి నీరుతో నిండిపోవడంతో ఆర్టీసీ ఆర్ఎంవో తో మాట్లాడి ఆటోస్టాండ్ వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు ఈ సందర్భంగా ఆటో కార్మికులతో మాట్లాడి వారి స్థితిగతులు తెలుసుకున్నార ు।అనం తరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టింది సంక్షేమ పథకాల అమలుకు మేము వ్యతిరేకం కాదు కానీ మా ఆటో కార్మికుల జీవనోపాధిని సంగతి ప్రభుత్వం మరిచిందిఎన్నికల హామీల్లో భాగంగా ఆటో కార్మికులకు ఇస్తామన్న 12000 భృతిని ఇవ్వాల్సిందేకార్మిక మాసోత్సవాల్లో భాగంగా ఆటో కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేశాం వారి కుటుంబం గడవడం ఇబ్బంది అవుతోంది 18 నెలల కాలంలో దాదాపు 100 మందికిపైగా ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఆత్మహత్యలు చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి గత బీఆర్ఎస్ హయాంలో రైల్వే స్టేషన్లలో ఆటో అడ్డాలు ఉండేవి రైల్వే అధికారులు ఎటువంటి నగదు వసూలు చేసే వారు కాదు ఇప్పుడు ఆటో కార్మికుల వద్ద నగదు వసూలు న్యాయం కాదుఆటో కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందికార్యక్రమంలో ఆటో కార్మిక యూనియన్ నాయకులు రవీందర్ రెడ్డి, సంజీవ, బాబు, శ్రీధర్ రెడ్డి, జయరాం, కుమార్, రమేష్, రాజయ్య, అనిల్, నవీన్, మొగిలి, సాంబయ్య, దేవేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు



**తొలి సమయం వరంగల్ మే 30**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్‌హనుమకొండ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని ఆయన శుక్రవారం కలిశారుఈ సందర్భంగా బాధితులు వారితో మాట్లాడుతూ గ 15 ఏండ్లుగా చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుత న్నామని తెలిపారుఇటీవల పోలీస్,మున్సిపల్ అధికారులు తమ పొట్టకొట్టారని,వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతం అయ్యారు తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకు న్నారుకాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని,తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు పిండి రమేష్ అనే చిరు వ్యాపారి జీవితం ఆగం అయ్యిందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్ భాస్కర్ తెలిపారు మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది మరో మహిళ అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయ్యామని ఆవేదన చెందారు అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ, పేదలపై ప్రతాపం చూపుతోందికార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం కార్మికులకు అండగా ఉద్యమిస్తాం కూరగాయలు అమ్మే వారిని జీవితాలను కూల్చుతున్నారు చౌరస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్ట పరిహారం అందించాలి చౌరస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలి కొంత కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు ,మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తున్నారు.వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారు 2014 చిరు వ్యాపారుల చట్టం ఉన్నా చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారుచట్టాలపై అవగాహన లేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీ జెండా వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**తొలి సమయం దంతాలపల్లి మే 30**

దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వీర బ్రహ్మాచారి అకస్మాత్తుగా తనిఖీ చేశాడు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నాడు. వ్యవసాయ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించాడు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101